## భూ భారతితో వివాదాలకు శాశ్వత పరిష్కారం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



త్రిపురారం : సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, వేదికపై ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నిడమనూరు/త్రిపురారం/మాడ్గులపల్లి, ఏప్రిల్ 27 : ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి చట్టంతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం నిడమనూరు, త్రిపురారం మాడ్గులపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో కలిసి మాట్లాడారు. రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. చట్టంపై ఇప్పటికే జిల్లాలోని 30 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశామన్నారు. త్వరలోనే ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారి రానున్నారని, వారు అవినీతికి పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత తాసీల్దార్లతే అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపీడీఓ బోనగిరి రమేశ్ అధికారులు, నాయకులు, త్రిపురారంలో తాసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ విజయకుమారి, మాడ్గులపల్లిలో తాసీల్దార్ సురేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం, మాజీ జడ్పీటీసీ మల్లయ్య పాల్గొన్నారు.

### అవగాహన సదస్సుకు కరెంట్ కట్

అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతుండగానే పలు మార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలో ట్రాన్స్‌కో ఏఈ శరత్‌కు ఫోన్ చేసినా ఆయన అందుబాటులోకి రాలేదు. దాంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న, జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు హాజరైన సదస్సులోనే కరెంట్ కట్ కావడంతో స్థానికులు కొంత విస్మయం వ్యక్తం చేశారు. సదస్సు ముగిసిన అనంతరం విధి నిర్వహణలో ఏఈ నిర్లక్ష్యంపై కలెక్టర్ నివేదిక అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు సమాచారం.

## రైల్వే అండర్‌పాస్ ఏర్పాటుచేసి రైతుల కష్టాలు తీర్చాలి

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



ఐలాపురం రైల్వేట్రాక్ వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 27: మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామం వద్ద అండర్‌పాస్ నిర్మించి గిరిజన రైతుల ఇబ్బందులను తీర్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గిరిజన రైతులతో కలిసి అండర్‌పాస్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఐలాపురం గ్రామానికి చెందిన రైతులకు రైల్వేట్రాక్ అవతల పొలాలు ఉన్నాయని, దాంతో వారు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం డబుల్‌ట్రాక్ ఏర్పాటు చేస్తుండటంతో వారి ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందన్నారు. ట్రాక్‌ను దాటాలంటే 5 కిలోమీటర్లు దాటిపోవాల్సి వస్తుందన్నారు. రైతుల ఇబ్బందులు తీర్చేందుకు ఆ ప్రాంతంలో అండర్‌పాస్ లేదా ఎల్ సీ గేట్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, రూప్లా, వెంకటేశ్వర్లు, నాగు, కుమారి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి సన్మానం



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, ఏప్రిల్ 27 : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభ ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఎమ్మెల్సీ సత్యంను ఘనంగా సన్మాంచారు. అంతకు ముందకు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులోని తాసీల్దార్ కార్యాలయం నుంచి సీపీఐ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలోని అంబేద్కర్, మాజీ ఎంపీ ధర్మభిక్షం విగ్రహాలకు ఎమ్మెల్సీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శాలిగౌరారం, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలోని విజ్ఞానజ్యోతి హైస్కూల్‌లో 2003–04 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఫక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బుడిగె శ్రీనివాస్, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, పడాల అంతయ్య, సుబ్రహ్మణ్యశర్మ, శశిధర్‌రెడ్డి, ఖాజా మొహినొద్దీన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏఐఎన్‌పీఎస్‌ఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రఘునందన్

మాల్, ఏప్రిల్ 27: ఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాచన రఘునందన్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ పథకం పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. దేశ వ్యాప్తంగా కోటి మందికి పైగా ఉద్యోగులు కొత్త పింఛన్ పథకంలో ఉన్నారన్నారు. వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జోనల్ సమావేశానికి తనను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

### పహల్గావ్ మృతులకు నివాళులు

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 27 :జమ్మూకశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉగ్రదాడిలో అమరులైన వారికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. దేవరకొండలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉగ్రదాడికి కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో రంజాన్‌బేగ్, పున్న వెంకటేశ్‌నేత, రెడ్డి కోటేశ్, లావుడ్య భాషానాయక్, మధు, శ్రీను, సలేశ్వరంయాదవ్, శ్రీనివాస్, గోపీనాయక్ పాల్గొన్నారు.

**NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE**
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

**WALK-IN INTERVIEW**

**Teachers for EVS (Primary), Hindi (Middle School), Computer Instructor.** – B.Ed Graduates in relevant subjects having a minimum of 2 years' experience in reputed Schools.

**Vice-Principal** having B.Ed and minimum 3 years experience in similar positions of reputed schools.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 28th, 29th & 30th April 2025** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.

Contact No: +91 9490436818 or +91 7997991494.

# వరంగల్ సభకు కదం తొక్కిన గులాబీ దండు

- ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల్లో ర్యాలీగా తరలి వెళ్లిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన గులాబీ జెండాల ఆవిష్కరణ



నందికొండ : నాగార్జునసాగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాయకులు



వరంగల్‌కు వెళ్తూ జనగామ వద్ద కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి



హాలియాలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్



నకిరేకల్ పట్టణంలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మిర్యాలగూడ : వరంగల్ సభకు బయల్దేరే ముందు నాయకులతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

కట్టంగూర్, ఏప్రిల్ 27 : బీఆర్‌ఎస్ రజతోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గులాబీ జెండాలు రెపరెపలాడాయి. మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు గ్రామ గ్రామాన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల్లో వరంగల్‌లోని ఎల్కతుర్తి సభకు ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నకిరేకల్, నార్కట్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. నకిరేకల్‌లో పార్టీ నాయకులు నలగాటి ప్రసన్నరాజ్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కట్టంగూర్‌లో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, చిట్యాలలో జడల ఆదిమల్లయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరుళ్ల లింగస్వామి, కేతేపల్లిలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి బీఆర్‌ఎస్ జెండాలను ఆవిష్కరించిన అనంతరం వరంగల్ వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

### సాగర్ నియోజకవర్గం నుంచి..

హాలియా: బీఆర్‌ఎస్ రజతోత్సవం సందర్భంగా ఆదివారం హాలియాలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పార్టీ నాయకులతో కలిసి గులాబీ జెండాను ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సాగర్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా హాలియాలో వాహన ర్యాలీని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్‌కుమార్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

### మునుగోడు నియోజకవర్గం నుంచి

మునుగోడు : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు గులాబీ జెండాలను ఆవిష్కరించారు. మునుగోడులో పార్టీ మండలాధ్యక్షుడు మందుల సత్యం, చండూరు పట్టణంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మర్రిగూడ, గట్టుప్పల్‌లో మండల నాయకులు బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ బహిరంగ సభకు బయల్దేరి వెళ్లారు.

### మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి

మిర్యాలగూడ : బీఆర్‌ఎస్ రజతోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్‌లోని ఎల్కతుర్తి వద్ద నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. దామరచర్లలో బీఆర్‌ఎస్ నాయకులు, అడవిదేవులపల్లిలో మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, వేములపల్లి, మాడ్గులపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం ఎల్కతుర్తి సభకు బయల్దేరి వెళ్లారు.

### నల్లగొండ నియోజకవర్గం నుంచి 200 వాహనాల్లో

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నాయకత్వంలో నల్లగొండ నియోజకవర్గం నుంచి 200 పైగా వాహనాల్లో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లారు.



దేవరకొండ రూరల్ : కొండభీమనపల్లిలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, మాజీ ఎంపీపీ సుభాశ్



డిండిలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరించి వరంగల్ సభకు బయల్దేరుతున్న పార్టీ నాయకులు



చందంపేటలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, లోక్యానాయక్, కార్యకర్తలు



నేరేడుగొమ్ములో బీఆర్‌ఎస్ జెండావిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ బాలయ్య, నాయకులు ఆరెకంటి రాములు, మోహన్, రవీందర్‌నాయక్



దేవరకొండ నుంచి బస్సులో తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు ఆంజనేయులు, వడ్త్యా రమేశ్‌నాయక్, బిల్యానాయక్, కిషన్‌నాయక్, టీవీఎన్.రెడ్డి, కార్యకర్తలు



కొండమల్లేపల్లి : బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి జై కేసీఆర్ నినాదాలు చేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు దస్రూనాయక్, నాయకులు



దామరచర్లలో బీఆర్‌ఎస్‌పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



అడవిదేవులపల్లిలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి



చండూరులో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కొత్తపాటి సతీశ్, నాయకులు



మర్రిగూడలో గులాబీ జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మునుగోడులో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మందుల సత్యం



గట్టుప్పల్‌లో గులాబీ జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నకిరేకల్ : వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రసన్నరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి



కట్టంగూర్ : వరంగల్ సభకు వెళ్లే వాహనాలను జెండాఊపి ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, నాయకులు



నార్కట్‌పల్లి : వరంగల్ సభకు బయల్దేరి వెళ్తున్న నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



చిట్యాలలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



శాలిగౌరారంలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



కేతేపల్లి : వరంగల్ సభకు బస్సులో వెళ్తున్న నాయకులు



నిడమనూరు: బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కనగల్ : వాహనాలను ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్యగౌడ్, మాజీ ఎంపీపీ కరీంపాషా



నల్లగొండ రూరల్ : మండలంలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తిరుమలగిరి(సాగర్)లో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాగయ్య ముదిరాజ్.



పెద్దవూరలో జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్



మాల్ : కుర్మపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



త్రిపురారం : బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న అనుముల శ్రీనివాస్‌రెడ్డి



గుర్రంపోడ్ నుంచి వరంగల్ సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ మండల నాయకులు